క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన

బొండపల్లి: మండలంలోని ఒంపల్లి, కొండకిండాం, కిండాం అగ్రహారం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ ఎస్.హరిహరరావు మంగళవారం సందర్శించా రు. ఆయా కేంద్రల వద్ద ఈనెల13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట మండల పరిషత్ కార్యాలయ ఏఓ డి.వెంకటరమణ, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

విజయవంతంగా హోమ్ ఓటింగ్



హడ్కోకాలనీలో ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకుని బ్యాలెట్‌ను బాక్సులో వేస్తున్న కానూరి ఈశ్వరమ్మ

చీపురుపల్లి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 85 ఏళ్లు నిండిన వయో వృద్ధులతో పాటు నిర్దేశిత ప్రత్యేక అవసరాల గల వ్యక్తులకు ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకునే సదుపాయాన్ని ఎన్నికల కమిషన్ కల్పించింది. ఈ ప్రక్రియ నియోజకవర్గంలో మంగళవారం విజయవంతంగా జరిగింది. ఎన్నికల అధికారుల సమక్షంలో చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధి హడ్కోకాలనీలోని కానూరి ఈశ్వరమ్మ, అగ్రహారంలో చల్లా మోహనరావు తమ ఓటును ఇంటి వద్దనే వినియోగించుకున్నారు. హోమ్ ఓటింగ్‌కు ఇది వరకు దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లిన పోలింగ్ బృందం వారికి పూర్తి వివరాలు వెల్లడించి బ్యాలెట్‌ను ఇచ్చి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే సదుపాయాన్ని కల్పించింది.

పీహెచ్‌సీలో డీఎంహెచ్‌ఓ తనిఖీలు



వైద్య సిబ్బందితో సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ భాస్కరరావు

గంట్యాడ: పెదమజ్జిపాలెం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ)లో డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎస్.భాస్కరరావు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆస్పత్రిలో రికార్డులు, మందుల నిల్వలను పరిశీలించారు. అనంతరం ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే మలేరియా, సీజనల్ వ్యాధు లు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని చెప్పారు. గర్భిణుల వివరాల నమోదు ప్రక్రియను సక్రమంగా చేయని ఏఎన్‌ఎంలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రికార్డుల నిర్వాహణ సక్రమంగా ఉండాలని, సమయపాలన పాటించాలని, ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని ఆస్పత్రి సిబ్బందికి సూచించారు. వైద్యులు డాక్టర్ పల్లవి, సతీష్, హెల్త్ విజిటర్ సత్యరాజ్, తదితరులు ఆయన వెంట ఉన్నారు.


అల్లూరికి ఘన నివాళి



అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న క్షత్రియ సేవా సమితి సభ్యులు

కొత్తవలస: మన్యం వీరుడు విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు వర్ధంతిని మండల క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవా రం నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని సీతారామరాజు విగ్రహానికి క్షత్రియ సేవా సమితి సభ్యులు, ఆర్ఐ సీహెచ్. రాజేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్షత్రియ సేవా సమితి అధ్యక్షుడు గోపిరాజు, కార్యదర్శి పాకలపాటి శ్రీనివాసవర్మ మాట్లాడుతూ అల్లూరి పేరుమీద ప్రభుత్వం ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు.క్షత్రియ సేవా సమితి సభ్యులు బంగార్రాజు, వెంకటపతిరాజు,శ్రీనురాజు పాల్గొన్నారు.

పుష్పాలంకరణలో పైడితల్లి



విజయనగరం టౌన్: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి పైడితల్లి అమ్మవారు మంగళవారం పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు ఏడిద రమణ ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు చేశారు. ఆలయ సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు, తాళ్లపూడి ధనుంజయ్, మూలా పాపారావు, నేతేటి ప్రశాంత్‌లు శాస్త్రోక్తంగా అమ్మవారికి పూజలు నిర్వహించారు.

టీడీపీ మేనిఫెస్టో అంతా బూటకం

- మోసం, దగా, వంచనకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు
- మాట తప్పని వ్యక్తి సీఎం జగన్
- రుణమాఫీ పేరుతో రైతులు, డ్వాక్రా మహిళలకు చంద్రబాబు వెన్ను పోటు
- 2019 ఎన్నికల హామీల్లో సీఎం జగన్ 99 శాతం అమలు చేశారు.
- ఎన్నికల ప్రచారంలో గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ సురేష్‌బాబు



కరకవలస ఇందిరమ్మ కాలనీలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ సురేష్ బాబు

గంట్యాడ: తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో అంతా బూటకమని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు విమర్శించారు. మండలంలోని కరకవలస గ్రామ ఇందిరమ్మ కాలనీలో మంగళవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ 2014 ఎన్నిక ల్లో 600కు పైగా హామీలు ఇచ్చి చంద్రబాబు అధికారంలోకి వచ్చారని, తర్వాత వాటిలో ఏ ఒక్క హామీనీ అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు. రుణమాఫీ చేస్తానని చంద్రబాబునాయుడు చెప్పిన మాటలను నమ్మిన డ్వాక్రా సంఘాల మహిళ లు, రైతులు నిలువునా మునిగిపోయారన్నారు. మళ్లీ ఎలాగైనా అధికారం దక్కించుకోవాలనే ఉద్దేశంతో అది చేస్తాం, ఇది చేస్తామంటూ అలవికాని, మోసపూరిత హామీలు ఇస్తున్నాడని ఆరోపించారు. చంద్రబాబుకు తన కొడుకు ఏమైపోతాడో అనే ధ్యాస తప్ప ప్రజల గురించి ఆలోచన చేయడన్నారు. పేద ల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షే మం కోసం సీఎం జగన్ మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలను అమలు చేస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాలా తీసి శ్రీలంకలా అయిపోతుందని చంద్రబాబు గగ్గోలు పెట్టాడని గుర్తు చేశారు. మరి ఇప్పుడు ఆయన ఇచ్చిన హామీలను ఏవిధంగా అమలు చేయగలడని ప్రశ్నించారు. చంద్రబాబు మోసపూరిత మాటలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు.

అవినీతి రహిత పారదర్శక పాలన

2019 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో సీఎం జగన్ 99 శాతం అమలు చేశారని, అవినీతి రహిత పారదర్శక పాలన అందించారని, పార్టీలకతీతంగా అర్హులందరికీ పథకాలు అందజేశామని ఎమ్మెల్యే అప్పలనరసయ్య అన్నారు. దేశం లో ఎక్కడా లేని విధంగా సీఎం జగన్ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వ సేవలు గ్రామాల్లోనే అందేలా చేశారని, వలంటీర్ల వ్యవస్థ ద్వారా అవ్వాతాతలు, దివ్యాంగులు, వితంతువులకు ప్రతి నెలా ఒకటో తేదీ ఉద యాన్నే ఇంటి వద్దకే పింఛన్ అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని చెప్పారు. విశ్వసనీయత, మంచితనానికి మారుపేరు జగన్ అని, ఇచ్చిన మాటను తప్పని వ్యక్తిగా ఆయన కు పేరుందన్నారు. సీఎం జగన్ 136 సార్లు బటన్ నొక్కి వివిధ పథకాల రూపంలో ప్రజల ఖాతాల్లో రూ.2.60 లక్షల కోట్లు జమచేశారన్నారు.మోసం, దగా, వంచనకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అని ఆరోపించారు. టీడీపీ హయాంలో ప్రతీ పనికి జన్మభూమి కమిటీలు లంచా లు తీసుకునేవని గుర్తు చేశారు. దళారులు, మధ్యవర్తులు, లంచాలు, అవినీతి లేని పాలన సీఎం జగన్ అందించారని, తేడాను మీరే గమనించాలని ప్రజలను కోరారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గజపతినగరం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, విజయనగరం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాల ని ప్రజలను అభ్యర్థించారు. జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షులు జాగరపు అప్పారావు, జేసీఎస్ కన్వీనర్ రామసూర్యం తదితరులు పాల్గొన్నారు.

విశాఖ రాజధాని కావాలంటే.. జగనన్నే రావాలి



చందులూరు సభలో మాట్లాడుతున్న విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి

- ఎన్నికల ప్రచారంలో విశాఖ వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి

లక్కవరపుకోట: విశాఖపట్నం రాజధాని కావాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని విశాఖపట్నం వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి అన్నారు. మండలంలోని చందులూరు గ్రామంలో మంగళవారం రాత్రి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ సామాజిక పింఛన్ ప్రతి నెలా ఠంచన్‌గా ఇంటికే రావాలంటే జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగాలన్నారు. అల్‌ఫ్రీ చంద్రబాబునాయుడు నోటికి వచ్చిన హామీలను ఇచ్చి మరో మారు ప్రజలను మోసం చేసేందుకు సిద్ధపడ్డారని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు కనీసం పేదలను పటించుకోకుండా హింసించిన వారు, ఇప్పుడు అన్నీ ఫ్రీగా ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సీఎం జగన్ పాల నలో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగు పడ్డాయని, ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దారని, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలన్నీ గ్రామాల్లోనే అందుతున్నాయని అన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీగా తనను, ఎస్.కోట ఎమ్మెల్యేగా కడుబండి శ్రీనివాసరావును గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అంతకుముందు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు భీమాళి,కోనమసివానిపాలెం,నర్సంపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ పి.సురేష్‌బాబు, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్, విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు, డీసీబీసీ చైర్మన్ వేచలపు చిన్నరామునాయుడు,జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి,ఎల్.కోట,కొత్తవలస మండలాల ఎంపీపీలు గేదెల శ్రీనివాసరావు,నీలంశెట్టి గోపెమ్మ,మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ, సర్పంచ్ యడ్ల సింహాచలమమ్మ, ఎంపీటీసీ యడ్ల కిశోర్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకులు కూరాకుల సూర్యారావు, మాచవరపు రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల బరితెగింపు..!



ధ్వంసం చేసిన కాలువ

మెరకముడిదాం: రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతో టీడీపీ నాయకులు బరితెగిస్తున్నారని, వారు ఎన్ని హామీలు ఇచ్చినా ప్రజలు నమ్మకపోవడంతో ఎలా అయినా ప్రజల దృష్టిని మరల్చాలని నీచపు పనులకు దిగుతున్నారని ఇప్పలవలస సర్పంచ్ బెహరా రమేష్ ఆరోపించారు. ఇప్పలవలసలో మంగళవారం ఆయన స్థానిక నాయకులు కెంగువ మురళి, పెనుగుర్తి సంఘమేశ్వరరావు, గుడివాడ మురళీతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలో కి వచ్చిన తర్వాత ఇప్పలవలస ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. గ్రామంలో కోట్ల రూపాయలు వెచ్చించి సచివాలయం, రైతు భరోసా కేంద్రం భవనాలు, సీసీ రోడ్లు, కల్వర్టులు, కాలువలు నిర్మించా మన్నారు. సుమారు రూ. 4 లక్షలతో గ్రామం నుంచి చిట్టగెడ్డకు నిర్మించిన కాలువను ఇటీవల టీడీపీ నాయకులు కొందరు కూలగొట్టేసి, నాణ్యతాలోపంతో కాలువ కూలిపోయిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు ఇలాంటి నీతిమాలిన కుట్రలు చేస్తున్నారని, వారిని ప్రజలు నమ్మరని అన్నారు. టీడీపీ నాయకులు ఇలాంటి చవుకబారు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.

వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయం

ప్రస్తుత ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఎన్ని పార్టీలతో జత కట్టి వచ్చినా.. వైఎస్సార్‌సీపీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. చీపురు పల్లి, గజపతినగరం, ఎస్.కోట నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు బొత్స సత్యనారాయణ, బొత్స అప్పలనరసయ్య, కడుబండి శ్రీనివాసరావు, విజయనగరం, విశాఖపట్నం ఎంపీ అభ్యర్థు లు బెల్లాన చంద్రశేఖర్, బొత్స ఝాన్సీలక్ష్మికి మద్దతుగా గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. నమూనా ఈవీఎంలను తీసుకుని ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.

ప్రచార పర్వం

– సాక్షి నెట్ వర్క్



చీపురుపల్లిరూరల్(గరివిడి): కోడూరులో ప్రచారం చేస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ తనయుడు సందీప్, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తనయుడు వంశీకృష్ణ



శృంగవరపుకోట: కొట్టాంలో ప్రచారం చేస్తున్న జీసీసీ చైర్‌పర్సన్ స్వాతిరాణి, తదితరులు



గుర్ల: పోలాయవలసలో ఓటు అభ్యర్థిస్తున్న జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు



వేపాడ: సంజీవమెట్టలో ప్రచారం చేస్తున్నడీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు, సర్పంచ్ రాజేశ్వరి



చీపురుపల్లి: చీపురుపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ కోడలు పూజిత



బొండపల్లి: కొండకిండాంలో మాట్లాడుతున్న బొత్స సాయిగురునాయుడు



మెరకముడిదాం: సోమలింగాపురంలో ప్రచారం చేస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ సోదరి, ఊటపల్లి సర్పంచ్ వెంకటలక్ష్మి



వేపాడ: అంకాజోస్యులపాలెంలో ప్రచారం చేస్తున్న మండల జేసీఎస్ కన్వీనర్ శ్రీను



దత్తిరాజేరు: పెదమానాపురంలో ఇంటింట ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి



గుర్ల: పాలవలసలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ పొట్నూరు ప్రమీల



బొండపల్లి: గొట్లాంలో ప్రచారం చేస్తున్న పార్టీ జిల్లా నాయకుడు తులసీరాం, పీఏసీఎస్ చైర్మన్ రమణ



శృంగవరపుకోట: ధర్మవరంలో ఇంటింట ప్రచారం చేస్తున్న నేతలు



మెరకముడిదాం: కొండలావేరులో ప్రచారం నిర్వహిస్తున్న డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు

సీఎం జగన్‌తోనే పారిశ్రామిక ప్రగతి



జిందాల్ కర్మాగారంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడుబాబును సన్మానిస్తున్న కార్మిక సంఘ నాయకులు

- కార్మికులకు అండగా ఉంటాం
- కార్మికుల సమావేశంలో ఎమ్మెల్యే కడుబండి



వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతు తెలపాలని కార్మికులకు సూచిస్తున్న మా మహామాయ కర్మాగారం ఎండీ అశోక్‌కుమార్ అగర్వాల్

కొత్తవలస: నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే పారిశ్రామిక ప్రగతి సాధ్యమని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలం లోని అప్పన్నపాలెం గ్రామ సమీపంలోని జిందాల్ కర్మాగారం, లక్కవరపుకోట మండలంలోని రెల్లిగౌరమ్మపేట గ్రామ సమీపంలోని మా మహామాయ కర్మాగారంలో కార్మిక సంఘాలతో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబుతో కలిసి ఎమ్మెల్యే మంగళవారం భేటీ అయ్యారు. జిందాల్ కర్మాగారంలో కార్మికులు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావును, నాయుడు బాబు ను సన్మానించారు. కార్మికులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందు కు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. కార్మికులకు అన్ని విధాలా అండగా ఉంటామని, కర్మాగార యాజమాన్యాలకు ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహకరిస్తామని చెప్పారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాల్సిన సమయం ఇది అని, ఆయన మళ్లీ సీఎం కావడం చారిత్రక అవసరమన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి విశాఖపట్నం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎస్.కోట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు. మా మహామాయ కర్మాగారం ఎండీ అశోక్‌కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ ఈ కర్మాగారం దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చేతులు మీదగా ప్రారంభోత్సవం జరిగిందని గుర్తు చేశారు.ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతు తెలపాలని కార్మికులకు సూచించారు.అలాగే జిందాల్ కర్మాగారం కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కర్మాగారాలు మహానేత రాజశేఖర రెడ్డి పాలనలోనే స్థాపితమ య్యాయన్నారు. ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ, సీనియర్ నాయకులు కూరాకుల సూర్యారావు, రామలింగాపురం ఎంపీటీసీ లెంక వరహాలు, అప్పన్నపాలెం సర్పంచ్ కోన దేముడు, పార్టీ నాయకులు పినిశెట్టి కిష్టప్పదొర, కార్మిక సంఘాల నాయకులు పెదిరెడ్ల వెంకటేష్, లగుడు ఓమాలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు



వైఎస్సార్‌సీపీలో చేరిన గాతాడ గ్రామానికి చెందిన వారితో ఎంపీటీసీ సీతారామరాజు, తదితరులు

మెరకముడిదాం: మండలంలోని గాతాడ గ్రామానికి చెందిన కెల్ల రాము, ఆబోతుల వెంకన్న, రాంబాబు, రాగోలు చంద్రరావు కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో మంగళవారం చేరాయి. వీరికి సోమలింగాపురంలో ఎంపీటీసీ ఎస్.సీతారామరాజు, గాతాడ వైఎస్సార్‌సీపీ నాయకులు గిడిజాల సింహాచలం, వెంకటరావు తదితరులు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

అప్రమత్తంగా ఉండాలి

- పార్టీ నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే కడుబండి



పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి

శృంగవరపుకోట: సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గరపడిందని, మనం ప్రతీ నిమిషం, పోలింగ్ రోజు అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్ సీపీ శ్రేణులకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సూచించారు. స్థానిక క్యాంప్ ఆఫీస్‌లో నియోజకవర్గ పార్టీ నాయకులతో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ మూడు రోజులూ నాయకులు, కార్యకర్తలంతా గ్రామాల్లోనే ఉండాలని, గడప గడపకూ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేయాలని సూచించారు. జగన్ కోసం, మన ఉనికి కోసం పని చేస్తున్నామన్న భావనతోనే ఉండాలని, వ్యక్తులను కాకుండా వ్యవస్థను నమ్మి రాజకీయాలు చేయండి అని చెప్పారు. తాను పార్టీని నమ్ముకున్నాను కనుకనే ఎమ్మెల్యే అయ్యానంటూ చెప్పారు. పార్టీ విజయానికి స్పష్టమైన అవకాశాలు ఉన్నాయని, వాటిని జారవిడవొద్దన్నారు. గ్రామాల్లో ప్రచారానికి నాయకులు బాధ్యత వహించాలని, ప్రతి ఓటూ కీలకమేనని, పార్టీ అభిమానులను పోలింగ్ బూత్‌కు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనదేనని అన్నారు. కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే హైమావతి, జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ,పార్టీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, ఎస్.కోట పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ రహ్మాన్, వాకాడ రాంబాబు, బూత్ కమిటీల సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి జగన్‌కు మద్దతివ్వండి

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



లొట్లపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

జామి: పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ అయిదేళ్ల పాలనలో అనేక పథకాలు అమలు చేశారని, పేదలకు మరింత మేలు జరగాలంటే జగన్ ముఖ్యమంత్రిగా కొనసాగాల్సిన అవసరం ఉందని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నా రు. మండలంలోని లొట్లపల్లి, విజినిగిరి, తాండ్రంగి, కుమరాం గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ప్రచార సభల్లో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసి ఏనాడూ పేదల సంక్షేమాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని, పెత్తందారులకు లబ్ధి చేకూర్చేవిధంగా పాలన సాగించారని ఆరోపించారు. ప్రజలను మోసం చేయడం, నమ్మించి వెన్నుపోటు పొడవడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దే వా చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే వ్యక్తి జగన్ అని అన్నారు. విద్య, వైద్య రంగాల్లో సీఎం జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని చెప్పారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలల రూపురేఖలు మార్చామని, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం బోధనను అమలు చేశామన్నారు. విద్యాకానుక పేరుతో పిల్లలకు బ్యాగులు, పుస్తకాలు, యూనిఫాం, గోరుముద్ద పథకంలో భాగం నాణ్యమైన భోజనం అందించామని వివరించారు. టీడీపీ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనని ఎమ్మెల్యేగా, విజయనగరం ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ని గెలిపించాలని అభ్యర్థించారు. ఎంపీపీ సబ్బవరపు అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు, పార్టీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, డీసీసీబీ డైరెక్టర్ పాండ్రంకి సంజీవి, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు, లొట్లపల్లి, విజినిగిరి, తాండ్రంగి సర్పంచ్‌లు, కిలారి సూర్యారావు, జన్నెల నూకాలు, కరక వందన, పిన్నింటి ఆదిలక్ష్మి, ఎంపీటీసీలు కంది పద్మావతి, నాయకులు జన్నెల సూరిదేముడు, కరక దశరథ, కంది నర్సింగరావు, యు.అప్పలనాయుడు,తోట మధుసూదనరావు పాల్గొన్నారు.